క్లుప్తంగా

ఘనంగా ఆంజనేయ స్వామి గ్రామోత్సవం



గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సిద్ధవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి గ్రామోత్సవాన్ని శుక్రవారం రాత్రి స్థానిక భక్తులు ఘనంగా నిర్వహించారు. రథసప్తమి పండుగను పురస్కరించుకొని మూల విరాట్‌కు అభిషేకం, గణపతి పూజ, ఆకుపూజ, వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి సామివారి ఉత్సవ మూర్తిని అలకంరించి పల్లకీలో ఊరేగించారు. మహిళలు స్వామి వారికి కాయా, కర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందిస్తున్న సేవా సమితి సభ్యులు

పుల్లంపేట : అనంతసముద్రం పంచాయతీలోని బోటుమీదపల్లెలో సర్వేజన సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది సోముజనార్ధన్ యాదవ్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రాధర్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. గత ఏడాదిలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థినికి మెరిట్ స్కాలర్‌షిప్



ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థిని అప్సాన్

సంబేపల్లె : సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సయ్యద్ అప్సాన్ అనే విద్యార్థిని ఎడ్యుకేషనల్ ఎపీఫని మెరిట్ స్కాలర్‌షిప్‌–2024 సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సి.దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఐదువేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ చేతుల మీదుగా అందుకుందని ఆయన వెల్లడించారు. అనంతరం స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థిని అప్సాన్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన నియామకం



ఒంటిమిట్ట తేజదీప్

రాజంపేట: రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సేవాదళ్ కార్యదర్శిగా రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఒంటిమిట్ట తేజదీప్ నియమితులైయ్యారు. ఈమేరకు శనివారం కేంద్రపార్టీ కార్యాలయం నుంచి నియామకపు ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ఎంపీలు మిథున్‌రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపీ నందిగా సురేష్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డికి కృతజ్ఞలు తెలిపారు.

మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా సూర్యనారాయణ



జంబు సూర్యనారాయణను సన్మానిస్తున్న సర్పంచ్‌లు

నందలూరు (రాజంపేట) : మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లె సర్పంచ్ చాంబర్‌లో సర్పంచ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంబు సూర్యనారాయణను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అందరూ ఐక్యంగా కలిసి ముందుకు సాగుదామని, ఎవరికీ ఏ సమస్య వచ్చినా కలిసికట్టుగా ఉండాలని తీర్మానించారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు



హెల్త్ క్లినిక్ నూతన భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, తదితరులు



సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు

పెమ్మాడపల్లెలో విలేజ్ క్లినిక్ భవనం ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి : వైద్య రంగంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి రూరల్ మండలం, పెమ్మాడపల్లె గ్రామం, గరుగుపల్లెలో విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో ఎంపీపీ పల్లపు రాజమ్మ, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్‌లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కల్గిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించారన్నారు. ఈ క్లినిక్‌లో 12 రకాల వైద్య సేవలు అందించడంతోపాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతోపాటు 67 రకాల బేసిక్ మెడికల్ పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

పెమ్మాడపల్లెలో అభివృద్ధి పనులు

పెమ్మాడపల్లె గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రజలతో ఆయన సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శారద, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, తిరుపాల్ నాయుడు, దివాన్, రఘునాథరెడ్డి, నాగేశ్వర, రమేష్ రెడ్డి, జేసీఎస్ కో–కన్వీనర్ అమరనాథరెడ్డి, అరమాటి రాజారెడ్డి, జయరామిరెడ్డి, తిప్పారెడ్డి, మాధవరం రమేష్ రెడ్డి, కోటకొండ పాపయ్య, పల్లపు రమణ, శివయ్య, భాస్కర్, నాగరాజు, కుంచపు ప్రసాద్, రమణయ్య, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మేటిగా రాయచోటి

రాయచోటి అర్బన్ : అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణాన్ని తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణం 21వ వార్డులోని ఎన్‌జీఓ కాలనీ మెయిన్‌రోడ్డు, హనుమాన్‌వీధి, అబ్దుల్‌కలాంవీధి, పాపారెడ్డి కోళ్లపారం వీధి, రామాలయం వెనుక వీధులు, రత్నాకర్‌వీధి, రఘువీధి, దర్గావీధులలో రూ. 1.50 కోట్లతో గడప గడపకు మన ప్రభుత్వం, మున్సిపల్ సాధారణ, ప్రత్యేక నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్ల ప్రారంభంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 1982లో ఏర్పడిన ఎన్‌జీఓ కాలనీలో వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలోనే అత్యధికంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ. 2.50 కోట్ల నిధులతో పట్టణంలో టవర్‌క్లాక్, ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులను చేపడుతున్నామన్నారు. ఇటీవలే 11 ఎకరాలలో జెడ్పీ కార్యాలయం నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రూ.100 కోట్ల నిధులతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభకానున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆ ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు చిల్లీస్ ఫయాజ్‌బాషా, ఫయాజుర్ రహిమాన్, సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నరసింహారెడ్డి, ఆసిఫ్‌అలీఖాన్, గౌస్‌ఖాన్ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



లింగంపల్లి సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ రమణ తదతరులు

సిద్ధవటం : విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ సూరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎస్. రమణ హెచ్చరించారు. సిద్ధవటం మండలం లోని లింగంపల్లి 33/11 సబ్‌స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఈ రమణ మాట్లాడుతూ లింగంపల్లి సబ్‌స్టేషన్‌ను, తదితర ప్రాంతాల్లోని విద్యుత్ లైన్‌లను, ట్రాన్స్‌ఫార్మర్‌లను ఒంటిమిట్ట నందలూరు, సిద్దవటం మండలాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రసాయిలో పరిశీలించామన్నారు. విద్యుత్ అంతరాయాలు అధికంగా ఉన్నాయని, చిన్నపాటి గాలులకు కూడా అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ లైన్ల వెంబడి సిబ్బంది తిరగండి సమస్యలను గుర్తించి ముందస్తు మరమత్తులు చేయాలన్నారు. లైన్‌లకు అండంగా ఉన్న చెట్ల కొమ్మలు ఏవైనా ఉంటే వాటిని తొలగించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను, 10వ తరగతి, ఇంటర్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన మాచుపల్లి లైన్‌మెన్ ఎస్.వి. సుదర్శన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట డీఈ రాజేశ్వర్ రెడ్డి, ఒంటిమిట్ట ఏడీ మరళీధర్‌రెడ్డి, జేఏఓ శర్మ, సిద్దవటం ఏఈ జయచంద్ర, నందలూరు ఏఈ సుబ్రమణ్యం, ఒంటిమిట్ట ఏఈ ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీల కూలిరేట్లు పెంచాలి



పౌరసరఫరాల మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హమాలీలు

రాయచోటి అర్బన్ : పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీలకు కూలిరేట్లను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శనివారం ఆయన సివిల్‌సప్లయ్స్ హమాలీలతో కలసి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ మూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సివిల్ సప్లయ్స్ గోడౌన్‌లలో లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్న హమాలీలకు ఆదివారం రోజును సెలవు దినంగా ప్రకటించాలన్నారు. జిల్లాలోని 12 సివిల్ సప్లయ్స్ గోడౌన్‌లలో హమాలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలన్నారు. హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, నేతలు సలీంబాషా, రాంప్రసాద్, వెంకటనరసింహులు, సంపత్‌కుమార్, చిన్నప్ప, ఆంజనేయులు, శంకర, శ్రీనివాసులు దేవ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



న్యాయవాదులతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

రాయచోటి టౌన్ : మార్చి నెల 9వ తేదీ నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు, పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి సూచించారు. శనివారం తన చాంబర్‌లో పోలీసులు, న్యాయవాదులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని తెలిపారు. రోడ్డు ప్రమాద కేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు కూడా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఫాతిమా, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ శారద, న్యాయవాదులు, అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ రమేష్‌కుమార్‌రెడ్డి

ఓబులవారిపల్లె : మండలంలోని చిన్నఓరంపాడు పంచాయతీ, అయ్యలరాజుపల్లి, వడ్డిపల్లి గ్రామం నందు శనివారం సిమెంట్ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో పక్కా రోడ్డులేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డిల సహకారంతో గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. దాదాపు రూ.10 లక్షల వ్యయంతో వడ్డిపల్లి గ్రామంలో రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కొప్పల శేఖర, చొప్పా గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ పిచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక బాధ్యతతో మెలగాలి



మాట్లాడుతున్న డాక్టర్.ఆర్.గురుప్రసాద్

మదనపల్లె : దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, వారు సామాజిక బాధ్యతతో మెలిగినప్పుడే ఆశించిన ఫలితాలను సాధించవచ్చని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ అన్నారు. శనివారం కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యువసంవాద్ 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ యూనిటీ అండ్ వలంటరీ యాక్షన్ (యువ) అనేది లాభాపేక్ష లేకుండా అట్టడుగు వర్గాలకు చెందిన వారికి సాధికారత కల్పించేందుకు, హక్కులు పొందేందుకు నిర్దేశించిన కార్యక్రమం అన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

టెట్,డీఎస్సీపై నేడు ఉచిత అవగాహన సదస్సు

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణం జగదాంబ సెంటర్‌లోని వైష్ణవి స్టడీ సర్కిల్ సెంటర్‌లో టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7013822191 నంబరులో సంప్రదించాలన్నారు.

ఉచిత మెటీరియల్

కలికిరి: డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేయనున్నట్లు గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. చిత్తూరులోని కుట్టి డీఎస్సీ కోచింగ్ కేంద్రం నిర్వాహులు సేవా దృక్పథంతో 50 మందికి ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేస్తారని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు టెట్, డీఎస్సీ దరఖాస్తులు, రెండు ఫోటోలతో స్థానిక గ్రంథాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బస్సులను వేళకు నడపాలి

మదనపల్లె సిటీ: డ్రైవర్లు, కండక్టర్లు బస్సులను సమయపాలన ప్రకారం నడపాలని ఆర్టీసీ–2 డిపో ఇన్‌చార్జ్ డీఎం మూరె వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక టు డిపో కార్యాలయంలో సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. డీఎం మాట్లాడుతూ మద్యం సేవించి విధులకు హాజరుకాకూడదన్నారు. కెఎంపిఎల్, ఈపీకె పెంచాలన్నారు. సైకాలజిస్టు సుధాకర్‌రెడ్డి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సీఐ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణావతారంలో లక్ష్మీజనార్దనస్వామి

రామసముద్రం: మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీజనార్దనస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జనార్దనస్వామి శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు పార్థసారధి బట్టర్, కులశేఖర్‌బట్టర్‌లు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ నిర్వహించి, రాత్రి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జిడ్డు కృష్ణమూర్తి వర్ధంతి

వాల్మీకిపురం : భారతీయ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి వర్ధంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిడ్డు కృష్ణమూర్తి చిత్తూరు జిల్లా మదనపల్లిలోని జిడ్డు నారాయణమ్మ, సంజీవమ్మ దంపతులకు మే 12, 1895లో జన్మించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు, రామలక్ష్మమ్మ, ధనలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, ఉమాదేవి, గౌతమి, రేఖ, ప్రియాంక, శోభన, బేబిప్రసన్న పాల్గొన్నారు.

బాహుదానదిలో పురాతన విగ్రహం

కలికిరి: మండల పరిధిలోని మేడికుర్తి వద్ద గల బాహుదానదిలో శనివారం పురాతన మహావిష్ణువు విగ్రహం బయటపడినట్లు స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు విగ్రహాన్ని గుర్తించి దేవదాయశాఖ ఈవో మంజుల దృష్టికి తీసుకెళ్లారు. విగ్రహానికి పాదాలు, ముక్కు విరిగిపోయి ఉండటంతో విగ్రహం ఎవరైనా నిమజ్జనం చేసి ఉంటారని, తిరిగి నీటిలో నిమజ్జనం చేయాలని చెప్పడంతో అధికారులు తిరిగి నీటిలో నిమజ్జనం చేశారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని పలువురు పేదలకు రూ.15 లక్షలు విలువజేసే చెక్కులను 15 మందికి ఆయన పంపిణీ చేశారు. కోడూరుకు చెందిన వసుంధర, ఓబులవారిపల్లెకు చెందిన జయమ్మ, చిట్వేలికి చెందిన లంకేశ్వర, పెనగలూరుకు చెందిన చెంగమ్మ, పుల్లంపేటకు చెందిన సుబ్బన్న, తదితరులతోపాటు మరో ఐదు మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సీఎం సహాయనిధి మంజూరు చేసి పేదలను ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అనారోగ్యంతో తిరుపతి ఆసుపత్రిలో మృతి చెందిన లక్కిరెడ్డి కుటుంబానికి రూ.4.85లక్షలు ఎల్‌ఓసీ అందించారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్‌రెడ్డి, ఉప సర్పంచ్ తోటశివసాయి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో లబ్ధిదారులకు ఊరట



బాధితులకు చెక్‌లను అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాజంపేట రూరల్ : అనారోగ్యంతో వైద్య సేవలు అందించుకున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఊరట నిస్తుందని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అభిప్రాయపడ్డారు. మండల పరిదిలోని ఆకేపాటి ఎస్టేట్‌లో శనివారం రూ.10 లక్షల 79వేల చెక్కులను బాధితులకు పంపిణి కార్యక్రమం ఆకేపాటి చేపట్టారు. వీరబల్లి మండలంలోని వంగిమళ్ల గ్రామానికి చెందిన రెడ్డప్పకు రూ.5 లక్షలు, రాజంపేట మండలంలోని హస్తవరం పంచాయతీలోని చెంచుగారిపల్లికి చెందిన వెంకటసుబ్బరాజుకు ఒక లక్ష 40 వేల రూపాయలు, వీరబల్లి మండలంలోని వీరబల్లికి చెందిన కృష్ణమూర్తికి ఒక లక్ష 20వేల రూపాయలు, సుండుపల్లి మండలంలోని కురవపల్లి గ్రామానికి చెందిన రమేష్‌కు రూ.90వేలు అందజేశారు. నందలూరు మండలంలోని నందలూరుకు చెందిన ఓబిలి జయలక్ష్మికి రూ.85వేలు, వీరబల్లి మండలంలోని ఎదపల్లి గ్రామానికి చెందిన ధర్మారెడ్డికి రూ.70వేలు, వీరబల్లి మండలం యర్రంరాజుపల్లి గ్రామానికి చెందిన హరితకు రూ.30వేలు, సిద్దవటం మండలంలోని వెలుగుపల్లి జంగాలపల్లికి చెందిన శాంతికి రూ.28వేలు, వీరబల్లి మండలంలో మట్లి గ్రామానికి చెందిన సుబ్బన్నకు రూ.16 వేలు విలువ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వీరబల్లి మండల అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణం, చిన్నరెడ్డి రామాంజనేయులు, బాధితులు పాల్గొన్నారు.

రాములవారిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్



రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

నందలూరు(రాజంపేట) : మండలంలోని ఆడపూరు గ్రామం, దిగువ హరిజనవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన సీతా లక్ష్మణ హనుమాన్ సమేత రాముల వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో శనివారం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెడ్పీటీసీ గడికోట ఉషారాణి, గడికోట వెంకటసుబ్బారెడ్డి దంపతులు ఆయనకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు, నాయకులు పాటూరు వాసు, అరిగె హరిబాబు, అనాల మధు యాదవ్, మోడపోతుల సుధా, కసిరెడ్డి నరసింహారెడ్డి, మహబూబ్ బాషా, ఆడపూరు నరసింహారెడ్డి, మౌలాలి, శంకర, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల ర్యాలీ



రాయచోటిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు



లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

రాయచోటి అర్బన్ : తమ సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జీఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, జేఏసీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చెంగల్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐఆర్ 30 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం కార్యదర్శి ఈశ్వరయ్య, ఎన్‌జీఓలు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లి : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మి, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లక్కిరెడ్డిపల్లి జేఏసీ చైర్మన్ కొండూరు బలరామరాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శనివారం లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌జీఓ అసోసియేషన్ కార్యదర్శి మల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దేవదానం, రామకృష్ణ, విశ్వనాథ, సాయిపీర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శాంతమ్మ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వి.వెంకటరమణ, రామచంద్ర, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



సిద్ధం కరపత్రాలను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాయచోటి టౌన్ : అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహించే సిద్ధం సభకు నియోజక వర్గ స్థాయిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తారని తెలిపారు. సిద్ధం సభకు వస్తున్న కార్యకర్తలు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నియోజక వర్గ నుంచి వచ్చే వారికి ఆదివారం ఉదయం గాలివీడు మండలం వెలిగల్లు డ్యాం దాటిన తరువాత తూముకుంట క్రాస్ వద్ద అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సంబేపల్లె : రాప్తాడులో ఈనెల 18వ తేదీ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించనున్న సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సిద్ధం కరపత్రాలను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డిలతో కలిసి విడుదల చేశారు.

చిన్నమండెం : అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న రెగ్యులేటరీ కమిషన్ సభ్యులు ఈశ్వరయ్య

కురబలకోట: రాష్ట్రంలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కమిషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, రాష్ట్ర విద్యా సంస్కరణల కమిటీ సభ్యులు బి. ఈశ్వరయ్య సూచించారు. అన్నమయ్య జిల్లా కురబలకోట జడ్పీ హైస్కూల్ పదివ తరగతి విద్యార్థులకు ఎంపీపీ బి.దస్తగిరి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండి శ్రద్ధగా చదివినా సులభంగా ఉత్తీర్ణులు కావచ్చన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఇంటిలో తగిన వాతావరణం కల్పించాలన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం ఏడాదికి ప్రతి విద్యార్థిపై రూ.90 వేలు ఖర్చు పెడుతోందన్నారు. ఎంపీపీ బి. దస్తగిరి మాట్లాడుతూ చదువు విలువ తెలుసుకుని ముందుకు సాగాలన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. విద్యార్థులకు లక్ష్యాత్మక బోధన అలవాటు చేయాలన్నారు.